విద్యార్థులు కష్టపడి చదివి వృద్ధిలోకి రావాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 2: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కష్టపడి చదవి వృద్ధిలోకి రావాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే కృష్ణారావు సొంత నిధులతో 110 మంది విద్యార్థులకు పాఠశాల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే 11వేల మంది విద్యార్థులకు ప్రతియేటా స్కూల్ బ్యాగు, నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, డిక్షనరీతో కూడిన పాఠశాల కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ యేడాది కూడా విద్యార్థులందరికీ పాఠశాల కిట్లను అందిస్తానని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, అధ్యక్షుడు సంతోష్, ప్రభాకర్, చైతన్య యాదవ్, సంతోష్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

కూకట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్, నోట్‌బుక్స్, పెన్నులతో కూడిన కిట్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ, తదితరులు

దర్గాలో ఎమ్మెల్యే ప్రార్థనలు

ఓల్డ్‌బోయిన్‌పల్లిలోని ననీరుద్దీన్ షా దర్గాలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ పార్థనలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు కర్రె జంగయ్య, సయ్యద్ ఇజాజ్, ఇర్ఫాన్, హరినాథ్, ఇలియాజ్, మీరాజ్, యాదగిరి, బబ్లు, పెంటయ్య, షకీల్, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

■ ఘనంగా మహీంద్రా వర్సిటీ వార్షిక స్నాతకోత్సవం

ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహా

నగరశివారు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బహదూర్‌పల్లిలోని మహీంద్రా విశ్వవిద్యాలయం మూడవ వార్షిక స్నాతకోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరిగింది. యూనివర్సిటీ క్యాంపస్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమాతో పాటు ఎంబీఏ పూర్తి చేసిన 751 మంది విద్యార్థులకు పట్టాలు అందజేశారు. అపోలో హాస్పిటల్స్ ప్రమోటర్, డైరెక్టర్ శోభన కామినేని, మహీంద్రా యూనివర్సిటీ చాన్సలర్, ఆనంద్ మహీంద్రా, మహీంద్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ యాజులు మేడూరి మాట్లాడారు. మహీంద్రా విశ్వ విద్యాలయ ఏర్పాటుకు ఊపిరిలూదిన వినీత్ నయ్యర్‌కు మరణానంతరం గౌరవ డాక్టరేట్‌ను స్నాతకోత్సవంలో భాగంగా అందజేశారు. మహీంద్రా యూనివర్సిటీ చాన్సలర్ ఆనంద్ మహీంద్రా అధ్యక్షతన ఈ వేడుకల్లో మహీంద్రా యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మెంబర్‌సీపీ గుర్నానీ, బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మెంబర్ మోహిత్ జోషి, బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యురాలు అనుజా మహీంద్ర శర్మ, మహీంద్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా.యాజుల మేదురి తదితరులు పాల్గొన్నారు. అనంతరం యూనివర్సిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన స్టూడెంట్ రెసిడెంట్ హాల్‌ను మంత్రి రాజనరసింహ, శోభన కామినేనిలు ప్రారంభించారు. *–దుండిగల్, ఆగస్టు 2*

స్వచ్ఛదనం-పచ్ఛదనం విజయవంతం చేద్దాం..

సమావేశంలో మాట్లాడుతున్నకమిషనర్ సత్యనారాయణరావు

దుండిగల్,ఆగస్టు 2: స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణరావు అన్నారు. మున్సిపాలిటీ సమావేశ మందిరంలో శుక్రవారం కమిషనర్ కె.సత్యనారాయణరావు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 5వ తేదీన స్థానిక నాయకులు, వార్డు కమిటీలతో మున్సిపల్ సిబ్బంది సమావేశం నిర్వహించి, ఆయా రోజుల్లో చేపట్టవలసిన కార్యక్రమాలపై వివరించాలని, 6న తాగునీరు, వర్షపు నీటి సంరక్షణపైన, 7న కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలు, గుంతలు పూరించడం మొదలగు వాటిపైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. 8వ తేదీన ఆరోగ్యం, సీజనల్ కుక్కల బెడదపై అవగాహన కార్యక్రమం చేపట్టడంతో పాటు 9వ తేదీన ప్రభుత్వ స్థలాలను శుభ్రపర్చడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సునంద, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ పి.సాత్విక్, వార్డు ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం

బ్రెస్ట్ ఫీడింగ్ అవగాహన ర్యాలీలో వైద్యులు

కొండాపూర్, ఆగస్టు 2:తల్లిపాలు అమృతంతో సమానమని, పిల్లలకు పోషకాలు పుష్కలంగా లభించడంతో పాటు సులభంగా జీర్ణమవుతాయని మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ నియోనాటాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైటెక్‌సిటీ మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ దవాఖాన ఆధ్వర్యంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల అవగాహనలో భాగంగా తల్లిపాల (బ్రెస్ట్ ఫీడింగ్) విశిష్టతను తెలియజేస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ..అమృతంతో సమానమైన తల్లి పాలను శిశువులకు తప్పకుండా తాగించాలన్నారు. ఎన్నో పోషక విలువలతో కూడి సులభంగా జీర్ణమవుతాయన్నారు. తల్లి పాలు తాగిన పిల్లల్లో ఊబకాయం, మధుమేహం వ్యాధుల బారిన పడే అవకాశం చాలా తక్కువ ఉంటుందన్నారు. బ్రెస్ట్ ఫీడింగ్ చేసే మహిళల్లో రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్‌ల ప్రమాద స్థాయి తక్కువగా ఉంటుందన్నారు. వైద్యులు జనార్దన్‌రెడ్డి, రాధిక, మధుమోహన్‌రెడ్డి, నవిత, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సరైన విద్య, వైద్యం లేకనే యువత పెడదోవ

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మాదాపూర్, ఆగస్టు 2: కార్పొరేట్ సామాజిక సేవ(సీఎస్ఆర్) నిధులను విద్య, వైద్యానికి ఖర్చుచేస్తే యువత సరైన మార్గంలో ముందుకెళ్తుందని, దేశ భవిష్యత్‌కు నాందిగా మారుతుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మాదాపూర్‌లోని హెచ్‌ఐసీసీలో ఏక్ కామ్ దేశ్ కీ నామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన 16వ ఎక్సిడ్ గ్రీన్ ఫ్యూచర్ ఎన్విరాన్‌మెంట్ హెచ్ఆర్, సీఎస్ఆర్ అవార్డుల కార్యక్రమం, ఇంటిగ్రేటింగ్ ఈఎస్‌జీ, సీఎస్ఆర్ మ్యాగ్జిమైజింగ్ బిజినెస్ వ్యాల్యూ అండ్ ఇంపాక్ట్ల పేరుతో సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాజీవ్ బబ్బర్ స్థాపించిన ఈ సంస్థ సామాజిక సేవకు ముందుకు రావడాన్ని తాను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందిస్తున్నట్లు చెప్పారు. సీఎస్ఆర్ కార్యక్రమం కింద అందించే నిధులు అట్టడుగు వర్గాలకు, అవసరమైన పేదలకు చేరాలన్నారు. పది మందికి సాయం చేసే అవకాశం సంస్థలకు మాత్రమే ఉందన్నారు. సంస్థలు విద్య, వైద్యానికి ప్రాంతాలను ఎంపిక చేసుకొని ఆయా నిధులను ఖర్చు చేయడం వల్ల అక్కడున్న ప్రజలు, ప్రాంత జీవితాంతం గుర్తుంచుకోవడం జరుగుతుందన్నారు. సరైన విద్య, వైద్యం లేకపోవడం వల్లనే యువత పెడదోవన పడుతుందన్నారు. పేదలు, యువతకు సాయం చేయాలనే సంకల్పంతో ముందుకొచ్చే ప్రతి సంస్థకు ప్రభుత్వ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సెల్కాన్ గ్రూప్ వ్యవస్థాపకుడు, సీఎండీ వై.గురుస్వామి నాయుడు, ఐఐసీఏ మాజీ డీజీ, సీఈఓ, డాక్టర్ భాస్కర్ ఛటర్జీ చేతులమీదుగా వివిధ కంపెనీ ప్రతినిధులకు అవార్డులు అందజేశారు.

నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కొంపల్లి కమిషనర్ కె.శ్రీహరి

కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కొంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి



దోమల నివారణపై మూసాపేటలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంటామాలజీ సిబ్బంది

కుత్బుల్లాపూర్/మూసాపేట/జగద్గిరిగుట్ట, ఆగస్టు 2 : వర్షాకాలంలో డెంగీ, మలేరియా లాంటి వ్యాధులు దరిచేరకుండా ఉండేలా ముందుగా ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని కొంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ శ్రీహరి సూచించారు. శుక్రవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు ప్రాంతాలను నేరుగా సందర్శించి 'ఫ్రైడే..డ్రై' డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాడకుండా వృథాగా ఉన్న పలు సామగ్రిలో పేరుకుపోయిన వర్షం నీటిని తోడేయించిచారు. ప్రతి ఒక్కరు ఒక్క రోజు ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకునేలా తగు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు, ఎంటమాలజీ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

– మూసాపేట : దోమల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మూసాపేట సర్కిల్ సీఓ కిరణ్ పేర్కొన్నారు. ఫ్రైడే డ్రైడే సందర్భంగా మూసాపేట డివిజన్ పరిధి ముస్కిపేట, మూసాపేట పలు ప్రాంతాల్లో ప్లెక్సీలతో పర్యటిస్తూ దోమకాటు వలన డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా, మెదడువాపు, బోధవ్యాధి(ఫైలేరియా) వంటి వ్యాధులు ప్రబలుతున్న సందర్భంగా ఇంటింటికీ తిరిగి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ మురళి, ఆర్‌పీలు గాయత్రి, చందన, ఈఎఫ్ఓ సూపర్ వైజర్ యాదిలాల్, ఎంటమాలజి సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

– జగద్గిరిగుట్ట:వ్యాధులకు కారణమయ్యే దోమల నియంత్రణపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ సిబ్బంది సూచించారు. జగద్గిరిగుట్టలో ఎంటమాలజీ సిబ్బంది కార్పొరేటర్ జగన్‌తో కలిసి స్థానికులకు అవగాహన కల్పించారు. వృథా పాత్రల్లోని నీరుపారబోస్తే మలేరియా, డెంగీ, చికెన్ గున్యా కారక దోమలు పెరగకుండా అడ్డుకోవచ్చన్నారు. వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీరు నిల్వలేకుండా చూసుకోవాలి. జీహెచ్ఎంసీ సిబ్బంది మల్లేశ్, వెంకటేశ్, మహంకాళి, మహిళలు పాల్గొన్నారు.

హెచ్‌సీయూను సందర్శించిన వరల్డ్ ట్రావెలర్


ప్రపంచ యాత్రికుడు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి తెలుగువాడైన రవి ప్రభు శుక్రవారం గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని సందర్శించారు. రవి ప్రభు 1994–96 విద్యా సంవత్సరంలో వర్సిటీలో పొలిటికల్ సైన్స్‌లో ఎంఏ పూర్తి చేశారు. కాగా, రవి తెలుగు ట్రావెల్లర్' చానల్ ద్వారా ఎంతో మంది ప్రేక్షకులకు చేరువైన విషయం తెలిసిందే. ఇప్పటికే 195 దేశాలను విజయవంతంగా సందర్శించగా, వరల్డ్ ట్రావెల్లర్స్ 280 మందిలో ఒకడిగా గుర్తింపు సాధించాడు. *– కొండాపూర్, ఆగస్టు 2*

కార్మికులకు అండగా ఉంటా..

కష్టాలలో ఉన్న కార్మికులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. కుత్బుల్లాపూర్ జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని శ్రీసత్యసాయి ఫాలీ ప్యాక్ కంపెనీలో సురేఖ అనే కార్మికురాలు గత కొన్నేండ్లుగా పనిచేస్తుండగా ఆమెను యాజమాన్యం పనుల నుంచి తొలగించింది. దీంతో ఆమెకు ఇవ్వాల్సిన గ్రాడ్యుయేట్ డబ్బులు ఇవ్వాలని యాజమాన్యాన్ని పలుమార్లు కోరగా.. వారు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. దీంతో బాధిత కార్మికురాలు కార్మిక సంఘం నాయకుడు రవిసింగ్‌ను ఆశ్రయించగా.. వెంటనే కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి సురేఖకు రావాల్సిన గ్రాడ్యుయేట్ డబ్బులను ఇప్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ ఉన్నారు. *–కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 2*

అట్టహాసంగా మేరుత్సవ్ -2024

విద్యార్థులు, అధ్యాపకుల ఆలోచనాత్మక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మేరు ఇంటర్‌నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార్షిక ఇంటర్ స్కూల్ ఫెస్ట్ మేరుత్సవ్–2024ను యూఎన్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ థీమ్‌తో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెల్లాపూర్‌లోని మేరు ఇంటర్‌నేషనల్ స్కూల్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి 40కి పైగా స్కూల్స్‌కు చెందిన 2500 మంది విద్యార్థులు హాజరైనట్లు మేరు ఇంటర్‌నేషనల్ స్కూల్ వ్యవస్థాపకురాలు మేఘన గోరుకంటి జూపల్లి తెలిపారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

– మాదాపూర్, ఆగస్టు 2

పెండింగ్ కేసుల విచారణ పూర్తి చేయాలి

కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్‌ను బాలానగర్ డీసీపీ సరేశ్‌కుమార్, కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రావులు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్‌స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించారు. ఇటీవల నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు కేసుల రికార్డులను పరిశీలించి పెండింగ్‌లో ఎందుకు ఉన్నాయని ప్రశ్నించి.. ఆ కేసుల విచారణను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్‌రావు, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు. *–కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 2*

■ నాణ్యమైన విద్యనందించడం అభినందనీయం

జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అటల్ బిహారీ వాజపేయి ఫౌండేషన్ చైర్‌పర్సన్ కావ్య కిషన్‌రెడ్డి తదితరులు

మాదాపూర్, ఆగస్టు 2: సరికొత్త దుస్తులు, కళాకృతులతో కూడిన ఉత్పత్తులు ప్రదర్శనలో కొలువుదీరాయి. మాదాపూర్‌లోని దీప్షికా మహిళా క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అటల్ బిహారీ వాజపేయి ఫౌండేషన్ చైర్‌పర్సన్ కావ్య కిషన్‌రెడ్డి విచ్చేసి దీప్‌మేళా అధ్యక్షురాలు రాధికతోపాటు సభ్యులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. దీప్షికా మహిళా క్లబ్ స్వతహా పాఠశాలను నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. 60 ఏండ్ల సుదీర్ఘ కాలంలో ఈ క్లబ్ ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు మద్దతు అందించడంలో, ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో కృషి చేస్తుందన్నారు. 1987 నుండి దీప్షికా మహిళా క్లబ్ కన్యక గురుకుల్ హైస్కూల్‌ను నిర్వహించి, సుమారు 1700 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం అభినందనీయమన్నారు. ఈ ప్రదర్శన ద్వారా వచ్చిన ఆదాయాన్ని ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు దీప్షికా మహిళా క్లబ్ అధ్యక్షురాలు రాధిక అన్నారు. ఈనెల 4వ తేదీ వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో ఎలైట్ ఆభరణాలు, డిజైనర్ వస్త్రాలు, చేతి పనులు, జీవనశైలి, చర్మ సంరక్షణకు చెందిన ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి.

కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

మియాపూర్, ఆగస్టు 2: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హైదర్‌నగర్‌లో సమస్యల పరిష్కారానికి అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లో సమస్యలను పరిష్కరించి పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. రహదారులు డ్రైనేజీ తాగునీటితో ప్రజలకు మరింత సౌకర్యాన్ని కల్పించడమే లక్ష్యమన్నారు. నిరంతరం కాలనీ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందిస్తానని కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. ఆయన వెంట డీఈ రమేశ్, ఏఈ రాజీవ్, మహదేవ్, కాలనీ వాసులున్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలి

మియాపూర్, ఆగస్టు 2 :డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులు కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి స్థానిక సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. కాలనీల సమస్యల పరిష్కారంతో పాటు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో దేవేందర్‌రావు, దశరథ్, జాంగీర్, ఫ్రాన్సిస్, గోపాల్‌రెడ్డి, సంతోష్, కృష్ణ, ఉమాకిషన్, రజనీకాంత్, నరేశ్ నాయక్, శివ, కప్పెర రమేశ్ పాల్గొన్నారు.

పిల్లలకు జేఈ టీకా తప్పనిసరి

అల్లాపూర్,ఆగస్టు2 : చిన్నపిల్లలలో తలెత్తే మెదడు వాపు వ్యాధి నివారణకు జేఈ టీకా తప్పనిసరిగా వేయించాలని పర్వత్‌నగర్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డా.షాలినిరెడ్డి అన్నారు. శుక్రవారం పర్వత్‌నగర్ ప్రభుత్వం పాఠశాలలోని విద్యార్థులకు వైద్యారోగ్య సిబ్బంది జేఈ టీకా వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షాలిని మాట్లాడుతూ..తొమ్మిది నెలల శిశువుల నుంచి 15ఏండ్ల పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ ద్వారా మెదడు వాపు వ్యాధిని నివారించవచ్చని, మొదట జీరో డోసు టీకా వేయించుకున్న నెల రోజుల వ్యవధిలో బూస్టర్ డోస్ టీకా తీసుకున్నట్లయితే పిల్లలు ఈ వ్యాధి బారి నుంచి తప్పించుకోవచ్చని వైద్య అధికారి తెలిపారు.

DOCUMENT LOST
I, Dandu Venu Goud S/o. Dandu Balraj Goud R/o. H.No. Flat No.102, 1-46 and/1JR, Jyothi Residency, Opp. Temple, Madinaguda, R.R. Dist.,-500049. Have Lost Original **Sale Deed IGRS Dep Doc No: 2964/2001** which is issued in the year 2001 from SRO Kukatpally was lost at JNTU. If anybody found please Contact:
9966265758

PUBLIC NOTICE
Notice is hereby given to the Public by G Priyanka W/o G Nagendra Babu, Quthbullapur, Pochamma Temple, Dattatreya Nagar, VTC, Chintal, Hyderabad - 500054, who filed a Divorce Case against her husband G Nagendra Babu Yadav, S/o Late. G Ramulu Yadav, R/o H.No. 2-56-33/12, Behind Vijaylaxmi Super Market, Sri Sai Nagar, Madhapur, Hyderabad, Telangana., **before Family Court Judge, Medchal vide case number FCOP No. 348 of 2023, that the said person who is not responding to the court notices and even phone calls. That as per direction of Hon'ble Family Court Judge to published the same in news paper. This is for info to all and to G Nagendra Babu Yadav and all related to him.**
Sd/- **SUSHIL KUMAR PANDEY**
(Ex-Army)
Advocate
Sampath Chattri, Old Alwal,
Hyderabad-500010, Telangana.
Cell : 90000 19343
Mail: advocate.sushilpandey@gmail.com

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE - CUM-SPECIAL JUDICIAL MAGISTRATE OF I CLASS (MOBILE) COURT MEDAK AT:MEDAK
I.A.No: 328 OF 2022
In
O.S.No: 25 OF 2020
Between:
Ramannagari Nagaraju
...Petitioner/Plaintiff
And
Appala Yadagiri
...Respondent/Defendant No:1
And
Appala Mamatha and Others
.....Proposed
Respondents/Defendants No: 2 to 4
To,
T A Sunil Kumar Goud, S/o: Not Known , Age: Not Known, Occ: Not Known, C/o:HNo:8-5-147/2/A, Road No:3, Mallikarjuna Nagar Colony, Old Bowenpally, Thirumalagiri, Secunderabad, Telangana
Where as the above named plaintiff has filed the above Suit for Specific Performance, during the pendency of the above suit the Respondent/Defendants have executed some sale deed and the Petitioner/Plaintiff found the same hence the Petitioner/Plaintiff filed a implead petition vide I.A.NO:328 of 2022 and made you as Proposed Respondents/ Defendant No: 4, and the Hon'ble Court has directed to publish this notice, to enable you to appear before the Hon'ble I Additional Junior Civil Judge -cum- Special Judicial Magistrate of I Class (Mobile) Court Medak at:Medak in the above suit as such this Hon'ble court pleased to post the above suit on Dated:13.08.2024 for your appearance Therefore you are hereby requested to appear before the Hon'ble I Additional Junior Civil Judge - cum- Special Judicial Magistrate of I Class (Mobile) Court Medak at:Medak10:30 AM on 13.08.2024 in person or by pleader duly instructed to answer the claim, failing which the said suit will be heard and determined ex-parte
(By order of the Court)
M/s. Aditya Law Firm
Laxmikantham T Vukkalkar
Pawan T Vukkalkar
Manoj T Vukkalkar
Vinay T Vukkalkar
Advocates 9704829022.

ఫారెస్ట్ అకాడమీ అభివృద్ధికి సహకరించండి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహుదూర్‌పల్లిలోని ఫారెస్ట్ అకాడమీని అభివృద్ధి చేయాలని బీజేపీ నేతలు కోరారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర పర్యాటకశాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌ను కలిసి వివరించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు నేతలు తెలిపారు. బీజేపీ జిల్లా, అసెంబ్లీ కన్వీనర్లు మల్లారెడ్డి, శేఖర్‌యాదవ్, ఉపాధ్యక్షుడు బక్క శంకర్‌రెడ్డి , కేశవ్‌యాదవ్, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు. *– జగద్గిరిగుట్ట, ఆగస్టు 2*

నేటి నుంచి శిల్పారామంలో బెంగాలీ హస్తకళా మేళా

కొండాపూర్, ఆగస్టు 2 : మాదాపూర్‌లోని శిల్పారామంలో శనివారం నుంచి బెంగాలీ సంస్కృతి, చేనేత హస్తకళలు, వంటకాల గొప్పదనాన్ని తెలియజేసేలా రెండు రోజులపాటు 'బెంగాలీ హస్తకళా మేళా' నిర్వహిస్తున్నట్లు శిల్పారామం ప్రత్యేక అధికారి జీ కిషన్‌రావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శిల్పారామం, బెంగాలీస్ ఇన్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న మేళాను ఈ ఏడాది 'ఎస్ప్రిమిటీ 4.0' పేరిట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 3, 4వ తేదీల్లో కొనసాగే ఈ మేళాలో ఎంతో మంది కళాకారులకు వేదిక లభిస్తుండగా, బెంగాలీల సంస్కృతి, సంప్రదాయాలతోపాటు వంటకాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

అన్నప్రసాద వితరణ

దుండిగల్, ఆగస్టు 2: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, డీ.పోచంపల్లి, వివేకానందనగర్ కాలనీలోని స్వామివివేకానందనగర్ కాలనీలో బంగారుపోచమ్మ ఆలయంలో ఆదివారం మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితర(అన్నదానం) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

పేదలు ప్రభుత్వ పథకాలు, సహాయం ఉపయోగించుకోవాలని సీపీఐ నేతలు సూచించారు. జగద్గిరిగుట్ట అంజయ్యనగర్‌కు చెందిన వెంకటేశ్ అనారోగ్యం పాలుకాగా, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో రూ.90 వేలు మంజూరయ్యాయి. సదరు చెక్కును సీపీఐ నేతలు ఏసురత్నం, ఉమమాహేశ్, హరినాథ్, నేతలు శుక్రవారం బాధితుడికి అందజేశారు. *– జగద్గిరిగుట్ట, ఆగస్టు2*

కట్టమైసమ్మ ఆలయంలో కౌన్సిలర్ పూజలు

దుండిగల్, ఆగస్టు 2 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధిలోని సూరారంకట్ట మైసమ్మ ఆలయాన్ని శుక్రవారం నియోజకవర్గం బీఆర్ఎస్ నేత దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీప